05-10-2022 ప్రాత:మురళి ఓంశాంతి ''బాప్ దాదా'' మధువనం

“మధురమైన పిల్లలూ - ఈ సమయంలో మీ ఈ జన్మ వజ్ర సమానమైనది ఎందుకంటే మీరు ఈశ్వరీయ సంతానముగా అయ్యారు, స్వయంగా ఈశ్వరుడు మిమ్మల్ని చదివిస్తారు, మీరు దూరదృష్టి కలవారిగా, విశాలబుద్ధి కలవారిగా అవుతారు”

ప్రశ్న:- పిల్లలైన మీరు ఏ పురుషార్థము ద్వారా దూరదృష్టి కలవారిగా మరియు విశాలబుద్ధి కలవారిగా అవుతున్నారు?

జవాబు:- తండ్రి స్మృతి ద్వారా దూరదృష్టి కలవారిగా మరియు చదువు ద్వారా విశాలబుద్ధి కలవారిగా అవుతారు. దూరదృష్టి కలిగి ఉండడం అనగా దూరదేశములో నివసించే తండ్రిని స్మృతి చేయడము. మన్మనాభవకు అర్థము దూరదృష్టి కలవారిగా అవ్వడము. విశాలబుద్ధి అనగా సృష్టి ఆదిమధ్యాంతాల జ్ఞానము బుద్ధిలో ఉండడము. మీరు మొదట దూరదృష్టి కలవారిగా అయి, ఆ తర్వాత విశాలబుద్ధి కలవారిగా అవ్వాలి.

గీతము:- మా తీర్థము అతీతమైనది... (హమారే తీర్థ్ న్యారే హై...)

ఓంశాంతి. మా తీర్థము అతీతమైనది అని పిల్లలు పాటను విన్నారు. మన తీర్థము చాలా దూరముగా ఉంది, అందుకే పిల్లలకు దూరదృష్టి భవ అని చెప్పడం జరుగుతుంది. దూరదేశములో ఉండేవారు మళ్ళీ - విశాలబుద్ధి భవ అని అంటారు. అందరి బుద్ధి ఈ సమయంలో తుచ్ఛముగా ఉంది కదా. మాయ తుచ్ఛబుద్ధి కలవారిగా చేసేసింది. కావున పిల్లలది దూరదృష్టి కల బుద్ధి అనగా దూరముగా ఉండేవారి స్మృతి ఉంది మరియు విశాలబుద్ధి అనగా మొత్తం సృష్టి యొక్క ఆదిమధ్యాంతాల జ్ఞానము బుద్ధిలో ఉంది. మిగిలిన వారందరూ అల్పజ్ఞ బుద్ధి కలవారు అనగా అల్పబుద్ధి కలవారు, వారు కేవలం పరమాత్మ అని అంటారు కానీ వారి గురించి తెలియదు. ఇక్కడ మహాత్మ ఎవరూ లేరు. ఇక్కడ తండ్రి వచ్చి దూరదృష్టి కలవారిగా తయారుచేస్తారు, కానీ దూరదృష్టి కల పిల్లలు తక్కువగా ఉన్నారు. జ్ఞానం చాలా ఉంది కానీ దూరదృష్టి కలవారిగా తక్కువగా ఉన్నారు అనగా తండ్రి స్మృతిలో తక్కువగా ఉంటారు. ఇకపోతే సాధువులైతే సాధన చేస్తూ ఉంటారు. యథా రాజా రాణి తథా ప్రజా మొత్తం ప్రపంచమంతా ఈ సమయంలో పతితముగా ఉంది. మహాత్మ అన్న పేరును పెట్టుకుంటారు కానీ మహానాత్మగా ఎవరూ లేరు. చాలామంది మళ్ళీ శ్రీకృష్ణుడిని మహాత్మ అని అంటారు. ఇది ఎంతోకొంత రైట్ ఎందుకంటే అక్కడ శ్రేష్ఠాచారీ ప్రపంచము ఉంటుంది. ఇది భ్రష్టాచారీ ప్రపంచము. యథా రాజా రాణి తథా ప్రజా అని అంటారు కానీ ఈ సమయంలో రాజులు ఎవరూ లేరు. ప్రజలపై ప్రజల రాజ్యం ఉంది. తండ్రి అంటారు - ఎప్పటివరకైతే నా ద్వారా నా గురించి తెలుసుకోరో మరియు ఎప్పటివరకైతే కల్పం యొక్క అంతిమంలో నేను రానో, అప్పటివరకు శాస్త్రాలు చదవడం ద్వారా మీరు నన్ను కలుసుకోలేరు, అంతేకాక ఎవరూ ముక్తిలోకి కూడా వెళ్ళలేరు. మనుష్యులైతే శ్రీకృష్ణుడిని తలచుకుంటారు, వారు ఈ దేశానికి చెందినవారు. వారు దూరదృష్టి కలవారు కాదు. తండ్రిని స్మృతి చేయడం అనగా దూర దృష్టి కలవారిగా అవ్వడము. మన్మనాభవ యొక్క అర్థమే దూరదృష్టి భవ. ఎవరికైతే తండ్రి గురించి తెలియదో, వారికి తండ్రి నుండి వారసత్వం ఎలా లభిస్తుంది. ఒకవేళ వారు రాకపోతే మార్గం ఎలా లభిస్తుంది. ఇది బాగా అర్థం చేసుకోవలసిన విషయము. ప్రియుని పట్ల చాలా ప్రేమ ఉండాలి. ఒక్క నీవు లభించడంతో సర్వస్వమూ లభించింది అని అంటారు. కావున ఒక్కరి నుండే సర్వస్వమూ ప్రాప్తిస్తుంది. ఇటువంటి ప్రియుని పట్ల చాలా ప్రేమ ఉండాలి. ఇది అనంతమైన జ్ఞానము. విరాట డ్రామా అనగా వెరైటీ, ఇందులో అనేక అభిప్రాయ భేదాలు ఉన్నాయి, కావుననే ద్వైత రాజ్యము అని అంటారు, ద్వైతము అన్నా, దైత్యము అన్నా విషయము ఒక్కటే. దైత్యుడు అని రావణుడిని అంటారు. దేవతలుగా తయారుచేసేవారు ఒక్క తండ్రి మాత్రమే. మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేయడానికి భగవంతునికి ఎంతో సమయం పట్టదని అంటారు, ఇది ఎంత సహజమైన విషయము. మీరు విశాలబుద్ధి కలవారు. శాస్త్రాలు చదివేవారిని విశాలబుద్ధి కలవారు అని అనరు. అది భక్తి. జ్ఞానం వేరు, భక్తి వేరు. జ్ఞానమైతే జ్ఞాన సాగరుడైన తండ్రి ఇస్తారు. మీరు వజ్ర సమానముగా ఉండేవారు, ఇప్పుడు గవ్వ సమానముగా అయ్యారు. ఇప్పుడు తండ్రి వజ్ర సమానముగా తయారుచేస్తారు. మీరు విశాలబుద్ధి కలవారిగా అవ్వడంతో విశ్వంపై రాజ్యం చేస్తారు. అక్కడ అఖండమైన, స్థిరమైన రాజ్యం ఉంటుంది, కావున విశాలబుద్ధి కలవారిగా జ్ఞానములో ఉంటారు.

సత్యయుగములో సుఖము ఉండేదని, తర్వాత మెల్లమెల్లగా మెట్లు కిందకు దిగాల్సి ఉంటుందని మీకు తెలుసు. పైకి ఎక్కడానికి ఒక్క క్షణంలో జంప్ చేయండి, పతితుల నుండి పావనులుగా అయ్యే గంతు వేయండి. దిగడానికి 5000

సంవత్సరాలు పడుతుంది. మీరందరూ నంబరువారు పురుషార్థానుసారముగా విశాలబుద్ధి కలవారిగా అయ్యారు. ఈ జ్ఞానం ఇప్పుడే లభిస్తుంది, సత్యయుగములో ఈ జ్ఞానము ఉండదు. సంగమములో తండ్రి యథావిధిగా కల్పక్రితం వలె వస్తారు. సత్యయుగములో విశాలబుద్ధి కలవారు అని అనరు. సత్యయుగములో వజ్ర సమానమైన జన్మ అని కూడా అనరు. వజ్ర సమానమైన జన్మ ఈ సమయంలో ఉంది ఎందుకంటే ఈ సమయంలో మీరు ఈశ్వరీయ సంతానముగా ఉన్నారు. ఈశ్వరుడు మిమ్మల్ని చదివిస్తారు. ఈ మహిమ తండ్రిది. పరమాత్మ పతిత పావనుడు అన్నప్పుడు వారు సర్వవ్యాపి ఎలా అవ్వగలరు. కానీ మనుష్యులు అల్పబుద్ధి కలవారు, ఎంతగా అర్థం చేయించినా అర్థం చేసుకోరు. కావున వారు బ్రాహ్మణ కులానికి చెందినవారు కాదు అని అర్థం చేసుకోండి. ఎవరైతే దేవతా కులానికి చెందినవారో, వారే జ్ఞానాన్ని అర్థం చేసుకుని బ్రాహ్మణులుగా అవుతారు. తండ్రి జ్ఞాన సాగరుడు. మీరు కూడా జ్ఞాన సాగరులుగా అవుతారు, తర్వాత మీరు సుఖ-శాంతుల సాగరులుగా అవుతారు. సత్యయుగములో సుఖము అపారముగా ఉంటుంది. కావున తండ్రి ద్వారా మీకు సర్వ సుఖాల ప్రాప్తి కలుగుతుంది. అది కూడా అంతిమంలో జ్ఞానము, సుఖము, శాంతి యొక్క సాగరులుగా అవుతారు ఎందుకంటే ఇతరులకు కూడా ఇస్తారు. ఇప్పుడు చూడండి, ఎంత దుఃఖము, అశాంతి ఉంది. పెద్ద-పెద్ద వాళ్ళకు నిద్ర కూడా పట్టదు. పిల్లలైన మీకైతే ఎంత సంతోషం ఉంది ఎందుకంటే మీకు తండ్రి గురించి తెలుసు. ప్రపంచము - ఓ గాడ్ ఫాదర్, పరమపిత పరమాత్మ అని అంటుంది కానీ వారి గురించి తెలియదు. ఎంత కాలంగా భక్తులు భక్తి చేస్తూ తలచుకుంటూ వచ్చారు, కానీ ఏమీ తెలియదు. తండ్రి తమ మరియు తమ రచన యొక్క పరిచయాన్ని స్వయంగా వచ్చి ఇస్తారు. మీరు ఇతరులకు ఇవ్వాలి. వీరు తండ్రి, అంతేకానీ ఎవరో మహాత్మ కాదని మీకు తెలుసు. మీరు ఎవరిని కలుసుకునేందుకు వచ్చారు - అన్న ప్రశ్న ఫారమ్ లో రాసి ఉండాలని బాబాకు సంకల్పం వచ్చింది. అప్పుడు మహాత్మను కలుసుకునేందుకు వచ్చామని అంటారు. వీరు మహాత్మ కాదు అని చెప్పండి. బ్రహ్మాకుమార-కుమారీలు అన్న పేరు ఉందంటే వీరికి ప్రజాపిత బ్రహ్మా తండ్రి అవుతారు కదా. మరి వీరు మహాత్మ ఎలా అవుతారు. వాదించేవారు మంచిగా ఉండాలి. అటువంటి బుద్ధి కలిగి ఉండాలి. వారు రాసి వెళ్ళారే అనుకోండి, అయినా కూడా ఏమీ అర్థం చేసుకోరు, పూర్తిగా బుద్ధిహీనులుగా ఉన్నారు. బుద్ధిలో జ్ఞానము లేదని ముఖము ద్వారా తెలిసిపోతుంది. శివబాబాకైతే తెలుసు, వారు అంతర్యామి. ఈ బాబా బాహ్యర్యామి. తండ్రి అంటారు, ఎవరైతే మొదటి నంబరులో ఉన్నారో, నేను వారి తనువులోకే వస్తాను. ఇప్పుడు వారు చివరలో ఉన్నారు. వీరిలో ప్రవేశిస్తాను ఎందుకంటే వీరు మళ్ళీ అదే నారాయణునిగా అవ్వాలి. అయితే వీరికి ఈ తనువును ఇచ్చినందుకు అద్దె లభిస్తుంది, కావుననే సౌభాగ్యశాలీ రథము అని అంటారు, భగీరథుడు నీటి గంగను ఏమీ తీసుకురాలేదు. ఇవి జ్ఞానానికి సంబంధించిన గుహ్యమైన విషయాలు, రావణ మతముపై ఉన్న కారణముగా మనుష్యులు అర్థం చేసుకోరు. ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు కనుక ఇతరులకు అర్థం చేయించే యుక్తిని రచించండి. ఇతరులను దూరదృష్టి కలవారిగా ఎలా తయారుచేయాలి, తండ్రి పరిచయాన్ని ఎలా ఇవ్వాలి అని మీకు ఈ ఆలోచన రావాలి. వారు బ్రహ్మ తత్వాన్ని గుర్తు చేస్తారు. బ్రహ్మము అనేది తత్వము, అక్కడ పరమాత్మ నివసిస్తారు. కానీ వారు బ్రహ్మమునే పరమాత్మగా భావిస్తారు. ఎలాగైతే హిందూ అనేది ధర్మమేమీ కాదు. హిందుస్థాన్ లో ఉన్న కారణముగా హిందూ అన్న పేరును పెట్టారు. వాస్తవానికి హిందుస్థాన్ అనేది నివసించే స్థానము. బ్రహ్మ తత్వము కూడా పరమాత్మ నివసించే స్థానము. కానీ మనుష్యులు బుద్ధి అల్పబుద్ధిగా ఉన్న కారణముగా అర్థం చేసుకోరు. ఇక్కడిది జ్ఞానానికి సంబంధించిన విషయము. ప్రాపంచిక విషయాల గురించైతే అందరికీ బాగా తెలుసు. వీరు స్వయం రత్నాల వ్యాపారిగా ఉండేవారు కావున వీరికి అన్నీ తెలిసేవి. ఇకపోతే, జ్ఞానానికి సంబంధించిన విషయాలలో అల్పబుద్ధి కలవారిగా, తుచ్ఛబుద్ధి కలవారిగా ఉండేవారు, ఏమీ తెలిసేది కాదు. కావున బాబా వచ్చి పరిచయాన్ని ఇస్తారు. ఎప్పటివరకైతే ఎవరైనా బ్రాహ్మణులుగా అవ్వరో అప్పటివరకు తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోలేరు, ప్రజలైతే తయారవ్వాల్సిందే. ఎవరైనా కాస్త విన్నా కూడా ప్రజలుగా అయిపోతారు. ఒకవేళ వికారాలలోకి వెళ్తూ ఉంటే వారు శిక్షలు అనుభవించవలసి ఉంటుంది. అప్పుడు వచ్చి సాధారణ ప్రజలుగా అవుతారు. ఇప్పుడు అందరిది మృత్యు సమయము. స్మశానగ్రస్తులుగా అయ్యేదే ఉంది. స్మశానవాటికగా అయ్యేదే ఉంది. ఈ సమయంలోని మనుష్యులకు ఎటువంటి విలువ లేదు. ఇంతకుముందు మీకు కూడా విలువ ఉండేది కాదు. ఇప్పుడు విలువ ఏర్పడుతుంది. ఇకపోతే ఎప్పుడైతే వినాశనం జరుగుతుందో అప్పుడు దోమల గుంపు వలె మరణిస్తారు. ఎలాగైతే దీపావళి నాడు ఎన్ని దోమలు మరణిస్తాయి, అలా అందరూ మరణించాల్సిందే ఎందుకంటే అందరూ తిరిగి ఇంటికి వెళ్ళాలి. సత్యయుగములో ఫలానావారు మరణించారు అని అనరు ఎందుకంటే అక్కడ అకాల మృత్యువులు ఉండవు. కాలుడిపై విజయము పొందుతారు. మరణించడం అన్న పదమే అక్కడ ఉండదు. మేము మరణించము అని సత్యయుగములోని వారికి తెలుసు. కేవలం ఒక పాత వస్త్రాన్ని వదిలి కొత్తది తీసుకుంటారు - అది కూడా సమయానికి తీసుకుంటారు. సర్పం యొక్క ఉదాహరణ ఉంది, పాత కుబుసాన్ని వదిలి కొత్తది తీసుకుంటుంది కావున సర్పం ఉదాహరణ సత్యయుగానికి వర్తిస్తుంది, ఇక్కడికి కాదు.

భ్రమరము ఉదాహరణ ఇక్కడిదే, సన్యాసులు కూడా ఈ ఉదాహరణను ఇస్తారు ఎందుకంటే ఇక్కడి స్మృతిచిహ్నామే భక్తి మార్గములో కొనసాగుతుంది.

ఇప్పుడు పిల్లలైన మీరు ఎంతెంతగా ధారణ చేస్తారో, అంతగా విశాలబుద్ధి కలవారిగా అవుతారు, అంతగా సంపాదన చేసుకుంటారు. ఏ విధంగానైతే సర్జన్ ఎంతటి విశాలబుద్ధి కలవారిగా ఉంటారో, ఎంతగా మందులు మొదలైనవి బుద్ధిలో ఎక్కువగా పెట్టుకుంటారో, అంతగా సంపాదన చేసుకుంటారు. ఇక్కడ కూడా అలాగే ఉంటుంది. కొందరు 250 రూపాయలు సంపాదిస్తారు, కొందరేమో వేలు సంపాదిస్తారు. ఏ రాజుకైనా నయం చేస్తే లక్షలు-లక్షలు కూడా ఇచ్చేస్తారు. ఇక్కడ కూడా అలాగే ఉంటుంది. కొందరికి జ్ఞాన పాయింట్ల యొక్క ధారణ లేదు మరియు కొందరైతే చాలా దూరదృష్టి కలవారిగా, విశాలబుద్ధి కలవారిగా ఉన్నారు, కావున వారు ఇతరులను కూడా తయారుచేస్తారు. మొదట దూరదృష్టి కలవారు అని, ఆ తర్వాత విశాలబుద్ధి కలవారు అని అంటారు. ఇది అర్థం చేసుకునే విషయము కదా. బ్రాహ్మణుల వంటి సౌభాగ్యశాలురు ఎవ్వరూ లేరు. ఒక్కసారిగా అందరినీ పైకి తీసుకువెళ్తారు. పైన పరమాత్మ ఉన్నారు కదా, కావున వారు పరిచయాన్ని ఇస్తారు. కావున మీరు అన్ని తెలిసినవారు కదా. పిల్లలకు తండ్రి గురించి తెలిసి ఉంటుంది. ఇప్పుడు పారలౌకిక తండ్రి మిమ్మల్ని పావనంగా తయారుచేసి తిరిగి తీసుకువెళ్ళేందుకు వచ్చారు. పొలం దున్నుకునేవాని కూతురి యొక్క కథ ఒకటి ఉంది కదా - ఒక రాజు ఆ కూతురిని తీసుకువెళ్తారు కానీ ఆమెకు అక్కడ నచ్చలేదు కావున తిరిగి పంపించేస్తారు. ఇక్కడ కూడా అలాగే జరుగుతుంది. ఎవరి బుద్ధిలోనైతే జ్ఞాన ధారణ జరగదో వారు స్వయమే వెళ్ళిపోతారు, ఇందులో తండ్రి ఏం చేయగలరు. అర్థం చేయించేవారైతే పరమపిత పరమాత్మ. వారు బ్రహ్మ ద్వారా వేద-శాస్త్రాల సారాన్ని వినిపిస్తారు, వేద శాస్త్రాలు ధర్మ శాస్త్రాలేమీ కావు అని తెలియజేస్తారు. అవి ఆకుల వంటివి, పిల్లల వంటివి. ముఖ్య ధర్మాలు నాలుగు. అందులో బ్రాహ్మణ ధర్మము కూడా ముఖ్యమైనదే. వజ్ర సమానమైన జన్మ అని దేవతల విషయంలో అనరు ఎందుకంటే ఇది కళ్యాణకారీ లీప్ యుగము, ధర్మయుక్తమైన యుగము. లీప్ మాసము అని ధర్మయుక్తమైన మాసమును అంటారు. ఇది సంగమయుగము, కళ్యాణకారీ యుగము. మిగిలిన యుగాలేవైతే ఉన్నాయో, అక్కడ అకళ్యాణమే జరుగుతుంది ఎందుకంటే వాటిలో హోదా తగ్గుతూ ఉంటుంది. రోజురోజుకు కళలు తగ్గుతూనే ఉంటాయి. ఈ యుగమే కళ్యాణకారీ యుగము. కావున ప్రతి ఒక్కరూ ఇతరులకు ఎలా అర్థం చేయించాలి అని కష్టపడవలసి ఉంటుంది. దారిని ఎలా తెలియజేయాలి అన్నది గురువు చెప్తున్నారు, ఇక ప్రతి ఒక్కరి వ్యాపారము ఎవరిది వారిదే. కావున ఇతరులను ఈ ఊబి నుండి ఎలా తీయాలి అని లోపల అనిపించాలి. చాలా మంది ఊబి నుండి బయటకు తీసేందుకు వెళ్తారు కానీ స్వయమే అందులో చిక్కుకుపోతారు. కావున అర్థం చేయించేందుకు చాలా యుక్తి కావాలి. మొదట అల్ఫ్ (భగవంతుడు) గురించి అర్థం చేయించండి, అప్పుడు రాజ్య వారసత్వము గురించి కూడా తెలుసుకుంటారు మరియు సృష్టి చక్రం గురించి కూడా తెలుసుకుంటారు. మొదట తెలుసుకోండి. అల్ఫ్ (భగవంతుడు) ఎవరు అన్నది ఎవరైనా వేయి సార్లు వ్రాసి ఇస్తే అప్పుడు ఇక్కడ కూర్చోవచ్చు. చాలా మంది రక్తంతో కూడా వ్రాసి ఇస్తారు, అయినా వెళ్ళిపోతారు. మాయ ఏమైనా తక్కువైనదా. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. దూరదృష్టి కలవారిగా అయి తండ్రి స్మృతిలో ఉండాలి మరియు ఇతరులకు దూరదేశములో ఉండే తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి.

2. కళ్యాణకారీ యుగములో అందరి కళ్యాణము చేసే యుక్తిని రచించాలి. అందరినీ ఊబి నుండి బయటకు తీసే సేవ చేయాలి.

వరదానము:- సదా ఉల్లాస-ఉత్సాహాల యొక్క రెక్కల ద్వారా ఎగిరే కళ యొక్క స్థితిని అనుభవం చేసే కర్మయోగీ భవ

ఉల్లాస-ఉత్సాహాలు బ్రాహ్మణులైన మీకు ఎగిరే కళ యొక్క రెక్కల వంటివి. ఒకవేళ కార్యార్థము కిందకు వచ్చినా కూడా ఎగిరే కళ యొక్క స్థితి ద్వారా, కర్మయోగిగా అయి కర్మలోకి వస్తారు. ఈ ఉల్లాస-ఉత్సాహాలు బ్రాహ్మణుల కోసము అతి పెద్ద శక్తి వంటివి. మీది నీరసంతో కూడిన జీవితం కాదు. ఉల్లాస-ఉత్సాహాల రసము ఉన్నట్లయితే ఎప్పుడూ నిరాశ చెందరు, సదా సంతోషకరమైన మనసు కలిగి

ఉంటారు. ఉల్లాస-ఉత్సాహాలు, తుఫానును కూడా కానుకగా చేస్తాయి. పరీక్షను లేక సమస్యను మనోరంజనంగా అనుభవం చేయిస్తాయి.

స్లోగన్:- ఎవరైతే అశరీరి స్థితి యొక్క అభ్యాసులో, వారిని శరీరం యొక్క ఆకర్షణ ఆకర్షించలేదు.

మాతేశ్వరిగారి అమూల్యమైన మహావాక్యాలు

మనుష్యాత్మలమైన మనం మొట్టమొదట ఏ ముఖ్యమైన పాయింటును బుద్ధిలో ఉంచుకోవాలి, దేనిపై మంచి అటెన్షన్ పెట్టాలి? 1-మొట్టమొదట అయితే స్వయము ఈ నిశ్చయం పక్కాగా ఉంచుకోవాలి, మనల్ని చదివించేవారు ఎవరు? 2-రెండవ పాయింటు, మనమందరము మనుష్యాత్మలము మరియు పరమాత్మ మన తండ్రి. ఆత్మలమైన మనము పిల్లలము మరియు పరమాత్మ తండ్రి, ఇరువురము వేర్వేరు. 3-మూడవ పాయింటు, ఈశ్వరుడు అంతము లేనివారు కూడా కాదు, ఈశ్వరుడు అంతటా ఉన్నవారు కూడా కాదు, ఇప్పుడు ఇదే జ్ఞానాన్ని బుద్ధిలో ఉంచుకోవాలి, అందుకే మన జ్ఞానము ఇతరుల కన్నా అతీతమైనది. ప్రపంచంలోని మనుష్యులు, మాకు పరమాత్మ గురించి జ్ఞానముందని భావిస్తారు, ఇప్పుడు వారిని అడగండి, మీలో ఏ జ్ఞానముంది? అప్పుడు వారు ఈశ్వరుడు సర్వవ్యాపి అని అంటారు. ఇప్పుడు పరమాత్మ అంటారు, నా జ్ఞానము నా ద్వారానే లభిస్తుంది, ఎలాగైతే బ్యారిస్టర్ ద్వారా బ్యారిస్టరీ, డాక్టర్ ద్వారా డాక్టరీ నేర్చుకోవడము జరుగుతుంది, అయితే అక్కడ బ్యారిస్టర్లు కూడా అనేకమంది ఉంటారు, ఒక బ్యారిస్టరు వద్ద చదవకపోతే ఇంకొకరు చదివిస్తారు. ఒక డాక్టరు వద్ద చదవకపోతే ఇంకొక డాక్టరు చదివిస్తారు, కానీ ఈ ఈశ్వరీయ జ్ఞానము ఒక్క పరమాత్మ తప్ప మనుష్యాత్మలెవ్వరూ, సాధువులు కావచ్చు, సన్యాసులు కావచ్చు, మహాత్ములు కావచ్చు, ఎవ్వరూ చదివించలేరు. మరి వీరందరిలో పరమాత్మ జ్ఞానము ఉందని మనం ఎలా భావించాలి మరియు 4-నాల్గవ పాయింటు, పరమాత్మ ప్రతి యుగంలోనూ రారు కానీ పరమాత్మ కల్ప-కల్పము ఒక్క సారే ఈ సంగమయుగంలో అనగా కలియుగాంతము మరియు సత్యయుగ ఆది అయిన సంగమ సమయంలో వస్తారు, మరియు అనేక అధర్మాలను వినాశనం చేయించి ఒక్క ఆది సనాతన సత్య ధర్మం యొక్క స్థాపన చేయిస్తారు. ఇప్పుడు మనుష్యులు, పరమాత్మ ప్రతి యుగంలోనూ వస్తారని ఎలా అంటారు మరియు ఇలా కూడా అంటారు, గీతా భగవంతుడు శ్రీకృష్ణుడు, వారు ద్వాపరములో వచ్చారు అని. ఇప్పుడు ఈ విషయాలన్నింటినీ నిరూపించాలి, గీతా భగవంతుడు శ్రీకృష్ణుడు కాదు, అది శివ పరమాత్మ మరియు వారు ద్వాపరములో రారు, సంగము సమయంలో వచ్చారు. 5- ఐదవ పాయింటు, గురువు లేకుండా ఘోర అంధకారము ఎలా ఏర్పడింది, ఆ గురువు ఎవరు? మనుష్య సృష్టి తలక్రిందులుగా ఉన్న వృక్షము వలె ఎలా ఉంటుంది మరియు మనం మన పంచ వికారాలపై విజయం ఎలా పొందాలి? 6-ఆరవ పాయింటు, మనము అదే పాండవ యోధులము, ఎవరితోనైతే సాక్షాత్తు పరమాత్మ ఉన్నారో వారి వైపే విజయం ఉంటుంది మరియు 7-ఏడవ పాయింటు, పరమాత్మ స్వయము సర్వశక్తివంతుడు కావున ఎవరైతే పరమాత్మను పూర్తిగా తోడుగా పెట్టుకున్నారో, వారికే పరమాత్మ ద్వారా లైట్ మరియు మైట్, ఈ రెండు కిరీటాలు లభిస్తాయి. ఇప్పుడు ఈ విషయాలన్నింటినీ బుద్ధిలో పెట్టుకోవాలి, దీనినే జ్ఞానము అని అనడము జరుగుతుంది. అచ్ఛా. ఓం శాంతి.